జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :296 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 04 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ

వాదనలు విని విచారాణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు



2లో..

## పైరసీపై కఠిన చర్యలు

ఫ్‌డీసీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు

సినిమా ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి కృషి

ఎఫ్.డి.సి చైర్మన్ దిల్ రాజు




2లో..

చిత్రాల పైరసీతో భారీ బిజినెస్

కేటుగాడిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

# వృధా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం



తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు

దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా

200 టిఎంసిల వృధా జలాలో బనకచర్లకు ప్లాన్

వృధా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు

జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు

సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత

మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం

కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు

కుప్పం: తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృధ్ధాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్టలని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు.

## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠా

13మందిని బెంగళూరులో అరెస్ట్ చేసిన విశాఖ పోలీసులు



విశాఖపట్నం:ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠా గుట్టును విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు రట్టు చేశారు. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న 13మందిని గురువారం నాడు బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 57 మొబైల్ ఫోన్లు,137 బ్యాంకు పాస్ పుస్తకాలు, 11 ల్యాప్ ట్యాప్‌లతోపాటు 132 ఏటీఎం కార్డులు, 4 సీసీ కెమెరాలు, కౌంటింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలో మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, బిహార్, ఛత్తీస్‌గఢ్‌లకు చెందిన వారు ఉన్నారని సైబర్ క్రైమ్ పోలీసులు వివరించారు. విశాఖపట్నం వాసి రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. నగదు అవసరం ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని.. వారి బ్యాంకు ఖాతాలను ఈ బెట్టింగ్ ముఠా సేకరించినట్లు విచారణలో నిందితులు వెల్లడించినట్లు తెలుస్తోంది.



2లో..

## ఉగ్రలింకులపై లోతుగా దర్యాప్తు

జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఇప్పటికే ఉంది

హోంమంత్రి వంగలపూడి అనిత

## సింగయ్య మృతిపై ఇంత రాజకీయమా?

చనిపోయిన వ్యక్తిని కుక్కతో పోలుస్తారా: శైలజానాథ్



అమరావతి: సింగయ్య మృతిపై అనుమానం ఉందని ఆయన భార్యే చెప్పిందని వైఎస్ఆర్ సిపి మాజీ మంత్రి శైలజానాథ్ తెలిపారు. దళితుడు సింగయ్యను కుక్కతో పోల్చడం దారుణమని అన్నారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడుపై శైలజానాథ్ మండిపడ్డారు. వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నిజం చెప్పినందుకు మంత్రి నారా లోకేష్ మనుషులు బెదిరించారని ఆమె చెప్పిందని తెలియజేశారు. ఇంతకన్నా దారుణమై రాజకీయం ఇంకేమైనా ఉంటుందా? అని నిలదీశారు. వికృత రాజకీయాలు చేయడం చంద్రబాబు నాయుడుకే చెల్లిందని విమర్శించారు. సింగయ్య భార్య ఆరోపణలపై లోకేష్ నోరు ఎందుకు మెదపడం లేదు అని శైలజానాథ్ ప్రశ్నించారు.



2లో..

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

అండగా ఉంటామని హామీ

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం



2లో..

ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...

పార్లమెంటులో ప్రసంగం

భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన

ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు





## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

శ్రీనగర్: కశ్మీర్ హిమాలయ పర్వతాల్లో మంచులింగం రూపంలో కొలువైన శివుడ్ని భక్తులు దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. యాత్ర మారాల్లో గగనతలంపై నుంచి కూడా పర్యవేక్షణ సాగుతోంది. 38 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 9 నాటికి పూర్తవుతుంది. 3880 మీటర్ల ఎత్తులో ఉండే గుహలో ఉన్న ఈ క్షేత్రానికి గురువారం మొదటి బ్యాచ్ భక్తులు బల్తాల్, నున్‌వాన్ శిబిరాల నుంచి బయలుదేరారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

న్యూఢిల్లీ: భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్–ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్–ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.



'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదాయాలు, వైవిధ్యం, ఇంకా ఘనా – భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని
మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సంద
ర్శించడం ఇదే ప్రథమం.

## ఉగ్రలింకులపై లోతుగా దర్యాప్తు



విజయనగరం: జగన్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పిస్తున్నా తనకు జెడ్ ప్లస్ పద్ధతి కల్పించాలని అడగటం దారుణమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌ను మించిన దగాకోరు ఈ దేశంలో ఎవరూ లేరని.. ఆయన పక్కనున్న సత్తిబాబు ఇంకా పెద్ద దగాకోరంటూ హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయనగరం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఉగ్ర లింకులు బయటపడటంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ రెండు జిల్లాల్లో ఉగ్రలింకులు బయటపడటానికి గత ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని ఆరోపించారు. ఉగ్ర లింకుల కేసులో అరెస్ట్ అయిన సిరాజ్ తండ్రి పోలీస్ శాఖలో ఉండటం వల్ల దర్యాప్తు మరింత లోతుగా జరుగుతోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా గంజాయి నియంత్రణపై సమీక్షా సమావేశం జరిపిన ఆధారాలు లేవన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం గంజాయి పండించే రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి కలిగించేలా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.
రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు నేపథ్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగి విచారణను ముమ్మరం చేశాయి. అరెస్ట్ అయిన ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిక్ భార్య సైరా బాను, మహమ్మద్ అలీ భార్య షమీమ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని విచారించారు. అలాగే ఉగ్రవాది మహమ్మద్ అలీ వరుసకు సోదరుడు మహబూబ్ బాషా బావమరిది జమాల్‌నూ కాప్స్ అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఉగ్రవాదుల భార్యలను పోలీసులు రాయచోటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చారు. ఇరువురికీ 14 రోజులు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో వారిని పోలీసులు రాయచోటి సబ్‌జైలుకు తరలించారు.

# జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ



### అండగా ఉంటామని హామీ

అమరావతి:వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ కలిశారు. గురువారం తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లిన వంశీ.. కష్ట కాలంలో తనకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ ఆరోగ్య స్థితి గురించి వైఎస్ జగన్ ఆరా తీశారు. ఎప్పుడూ అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. వల్లభనేని వంశీ వెంట ఆయన సతీమణి పంకజశ్రీ కూడా ఉన్నారు. వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో వంశీని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. కోర్డు రిమాండ్ విధించడంతో.. విజయవాడ సబ్ జైలులో 137 రోజులుగా రిమాండ్ ఖాదీగా ఉన్నారు. జైల్లో
ఉన్న సమయంలోనే వంశీ అనారోగ్యం బారిన పడ్డారు. అన్ని కేసుల్లోనూ కోర్టులో ఊరట దక్కడంతో.. 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు. బుధవారం ఉదయం విజయవాడ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు రాగానే వంశీని చూసి ఆయన సతీమణి పంకజశ్రీ ఎమోషనల్ అయ్యారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్
### చికిత్స కోసం యశోదాలో చేరిక

హైదరాబాద్:బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

# పైరసీపై కఠిన చర్యలు

హైదరాబాద్: సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు.

# తాను ముందునుంచీ ప్రజల మనిషినే





హైదరాబాద్: తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఉమ్మడి వరంగల్‌లో జరుగుతున్న అంశాలపై ఆమెకు నివేదిక ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు.. భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాం కాబట్టే జనం నా దగ్గరికి వస్తారని అన్నారు.
నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కాంగరెస్ ఇన్‌ఛార్జ్‌ను కోరా. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేళ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తానని అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరగబోయే ఖర్గే సభపై చర్చించాం. వరంగల్ నుంచి ఎంత మంది వస్తారనే అంశంపై మాట్లాడాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తా. ఎమ్మెల్యేలను మళ్లీ వరంగల్‌లో గెలిపించడమే నా బాధ్యత. నేను ఎవరికీ భయపడేది లేదు. ఎలాంటి గ్రూపు రాజకీయాలతో నాకు సంబంధం లేదని కొండా మురళి తెలిపారు.తన కూతరు రాజకీయం గురించి తనకు తెలియదని, ఆమెకు సొంతంగా ఆలోచనలు ఉంటాయని, ఆమె ఆలోచనలను అడ్డుకునే హక్కు తనకు లేదన్నారు. ఇకపోతే తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాను. నా శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకోవచ్చు. మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తం. ఆమెకు మా ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదు. సుష్మిత రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేం. భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అధికారం ఆమెకు ఉంది. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూస్తామని కొండా సురేఖ అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమ య్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను ఇటీవల పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. కొండా మురళి.. సొంత పార్టీ నేతలని టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. కడియం శ్రీహరి, బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను పరోక్షంగా విమర్శించారు. దీంతో ఆయా నేతలు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు.

## సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు
### ముందస్తు చెల్లింపు జరిమానాలకు ఆర్‌బిఐ బ్రేక్

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు అందుబాటులో ఉండేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జనవరి 1, 2026 నుంచి కొత్తగా ఇచ్చే లేదా పునరుద్ధరించే ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంకులు, నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకూడదని ఆర్‌బీఐ తెలిపింది. ఈ నిర్ణయం ఎంఎస్ఇలకు ఆర్థిక సౌలభ్యాన్ని, స్వేచ్ఛను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో అండ్ స్మాల్ / మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్వాగతించింది. ఈ విధానం గతంలో రిటైల్ రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలను నిషేధించిన ఆర్‌బీఐ ఆదేశానికి అనుగుణంగా ఉంది. రుణ గ్రహీతల హక్కులను కాపాడడం, రుణ మార్కెట్‌లో ఆర్థిక చేరికను ప్రోత్సహించడం పట్ల ఆర్‌బీఐ తన నిబద్ధతను మరోసారి గుర్తు చేసింది. ఈ నిర్ణయం ఓ÷ూఇలకు మరింత సౌలభ్యం, ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని, దీనివల్ల వ్యాపారులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన రుణ ఆప్షన్లను ఎంచుకుంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బీఐ తన నోటిఫికేషన్‌లో సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు సౌకర్యవంతమైన రుణ సౌలభ్యం చాలా ముఖ్యమని పేర్కొంది. బ్యాంకులు, ఔఈఅలు అనుసరిస్తున్న పద్ధతులను తమ పర్యవేక్షణ సమీక్షల్లో గుర్తించినట్లు తెలిపింది. ప్రధానంగా ముందస్తు చెల్లింపు జరిమానాలు రుణగ్రహీతలకు అసౌకర్యాన్ని కలిగించడమే కాక, ఒప్పంద వివాదాలకు కూడా దారితీస్తున్నాయని వెల్లడించింది. కొన్ని బ్యాంకులు, ఔఈఅలు రుణ ఒప్పందాల్లో పరిమితి కలిగించే నిబంధనలు చేర్చి, రుణ గ్రహీతలకు తక్కువ వడ్డీ రేట్లు లేదా మెరుగైన సేవల కోసం ఇతర రుణదాతల వైపు మళ్లకుండా అడ్డుకుంటున్నాయని ఆర్‌బీఐ బుధవారం రాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇలాంటి పద్ధతులు రుణ గ్రహీతల ఎంపిక స్వేచ్ఛను, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని దెబ్బతీస్తాయని హెచ్చరించింది. ఈ ఆంక్షల నుంచి కొన్ని రకాల రుణదాతలకు మినహాయింపు ఇచ్చారు. స్మాల్ ÷నాన్స్ బ్యాంకులు, రీజినల్ రూరల్ బ్యాంకులు, టైర్3 ప్రైమరీ (అర్బన్) కో ఆపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర, కేంద్ర కో–ఆపరేటివ్ బ్యాంకులు, మిడిల్ లేయర్ ఔఈఅలు ఉన్నాయి. దీంతోపాటు ఇప్పటికే రూ.50 లక్షల వరకు రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకుండా నిషేధించబడ్డాయి. క్యాష్ క్రెడిట్ లేదా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాల విషయంలో రుణ గ్రహీత ఒప్పందంలో నిర్దేశిరచిన వ్యవధిలో సౌకర్యాన్ని పునరుద్ధరించ
కూడదని బ్యాంకుకు ముందస్తు సమాచారం ఇస్తే, సౌకర్యం గడువు తేదీన రద్దు అయితే, ముందస్తు చెల్లింపు జరిమానాలు వర్తించవని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

## గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

**హైదరాబాద్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు.
వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త
### టీచర్ ప్రమోషన్ల గిర్ష్ట వయోపరిమితి పెంపు

హైదరాబాద్: అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్వాడి టీచర్లుగా ప్రమోషన్ పొందే హెల్పర్ల గరిష్ట వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం వల్ల 45 ఏళ్లు దాటిన హెల్పర్లకు ప్రయోజనం చేకూరనుంది. సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్యలో 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లు ఉన్నారు. వీరందరికీ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ దక్కే అవకాశం ఉంది. టీచర్లుగా ప్రమోషన్ పొందాలి అనుకునే అంగన్వాడి హెల్పర్ల గరిష్ట వయసును 50 ఏళ్లకు పెంచే ఫైలుపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేసింది. త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి సీతక్కకు అంగన్వాడి యూనియన్ లు ధన్యవాదాలు తెలిపారు.

# నైజీరియిన్‌ను పట్టుకుని మత్తు పదార్థాల స్వాధీనం

హైదరాబాద్: మత్తు పదార్థాల రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా ఆసిఫ్‌నగర్ లో భారీగా మత్తు పదార్థాలు బయటపడ్డాయి. సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు నైజీరియన్‌ను వెంబడించి పట్టుకుని అరెస్ట్ చేశారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి పోలీసులు వెంబండించారు. ఆసిఫ్ నగర్ లోనీ ఓ అపార్ట్‌మెంట్ లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఎస్‌ఓటీ పోలీసులు ఆసిఫ్ నగర్ లోని ఓ ఫ్లాట్ లో సోదాలు నిర్వహించిన పోలీసులు మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దొరికిన మత్తు పదార్థాలను టెస్టింగ్ కు తరలించారు. మారేడుపల్లి, ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇద్దరిపై పలు కేసులు నమోదయ్యాయి. కేటుగాళ్లు కోర్టుకు హాజరవకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి కౌన్సిల్ మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటపతి

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి కౌన్సిల్ మెంబర్ గా వెంకటపతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. మల్లికార్జున నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకుని రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి కౌన్సిల్ గా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం వెంకటపతి గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎమ్. మల్లికార్జున నాయక్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం గిరిజనుల అభివృద్ధికి తీసుకోవలసిన కొన్ని విషయాలను ప్రిన్సిపల్ సెక్రెటరీ కు వెంకటపతి వివరించినట్లు తెలిపారు.కర్నూలు జిల్లాలోని తుగ్గలి మండలం రాష్ట్రంలోనే రెండవ గిరిజన మండలంగా ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు.అందువల్ల ఆ మండలంలో గిరిజనలు 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు ఏకలవ్య గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని,అలాగే 14 గిరిజన తాండలకు శాశ్వతంగా త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు చెన్నంపల్లి వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసే అక్కడి నుండి తాండలకు మంచినీటి సరఫరా చేయాలని కోరినట్లు తెలిపారు.అందుకు ప్రిన్సిపల్ సెక్రెటరీ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఇప్పటికే మండలంలో గిరిజనుల విద్యాభ్యాసం కోసం ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు.

## ఒక్కరోజులో హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి**



సూపరి పాలన తొలి అడుగులో భాగంగా ఇచ్చిన హామీని ఒక్కరోజులోనే నెరవేర్చి ప్రజలందరూ అబ్రపోయేలా అనిపించుకున్నాడు ఆయనే మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారు వివరాల్లోకెళ్తే రెండు రోజుల క్రితం సుపరిపాలన లో భాగంగా మైదుకూరు పట్టణంలోని 18వ వార్డులో ఎమ్మెల్యే ఇతర నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఏడాది పాటు తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశిస్తూ వచ్చిన విషయం పాఠకులకు తెలిసినదే అందులో భాగంగానే 18వ వార్డులో త్రాగునీటికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా కేవలం 24 గంటల లోగా అంటే ఒక్క రోజులోనే 18 వ వార్డు లో బోరువేపించి దానికి మోటారు బిగించి మంచినీళ్లు ఆ వార్డులోని

ప్రజలకు అందేలా ఎమ్మెల్యే గారు సంబంధిత మున్సిపాలిటీ నిరంజన్ రెడ్డి వారి సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయించారని 18 వ వార్డులోని ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు ఇక్కడ మాకు ఉన్న త్రాగునీటి కష్టాలను ఈ నూతనబోరుతో తీరిందని వారు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి ప్రశాంతి టిడిపి సీనియర్ నాయకులు జనాపాల రవీంద్ర శెట్టి కోనా సుబ్బారావు బండి అమర్నాథ్ ఇతర నాయకులు, కార్యకర్తలు ఆ వార్డులోని ప్రజలు తదితరులు పాల్గొన్నారుతీరిన ప్రజల తాగునీటి కష్టాలు నూతన బోరు ఏర్పాటు..మైదుకూరు మున్సిపాలిటీ 18 వార్డులలో బోర్మోటార్ ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఏఈ నిరంజన్ రెడ్డి సిబ్బంది ..బోరు ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేసిన వార్డు స్థానికులు ..కార్యక్రమంలో పాల్గొన్న వార్డు ఇన్చార్జి ప్రశాంతి టిడిపి సీనియర్ నాయకులు ధనపాల రవీంద్ర శెట్టి,నాయకులు కోన సుబ్బారావు బండి అమర్నాథ్.

## BRS మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ తల్లి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన మాజీ మంత్రి .

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ మాతృమూర్తి కీ"శే" కాగితాల బాలమ్మ దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించిన పాల్గొన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మాజీ జిల్లా జెడ్పీ వైస్ ఛైర్మన్ వామన్ గౌడ్ ,చెన్న కేశవ రెడ్డి నందిమల్ల అశోక్ , కే మాణిక్యం,నాయకులు పరంజ్యోతి రవి ప్రకాష్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ బండార్ కృష్ణ,ఉంగ్లం తిరుమల్ ,కాగితాల గిరి,స్టార్ రహీం, ప్రశాంత్,డ్యానియల్ రఘు బ్రదర్స్, హరి బ్రదర్, గోకం.శివ,చిట్యాల.రాము,గోకం.యాదగిరి,గొర్ల.రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చిలకల వెంకటసుబ్బమ్మ

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్లమండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వెలసిన మౌలాలి స్వామికి చిలకల వెంకటసుబ్బమ్మ అను భక్తురాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నటువంటి మొహరం వేడుకలలో భాగంగా గురువారం నాడు తప్పెట్లతో మౌలాలి స్వామికి పూల సూచకం వేశారు. చక్కెర స్వీట్స్ లు స్వామివారికి నైవేద్యంగా పెట్టి భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిలకల వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ తన కుమారులు మనమండ్లు, కుటుంబ సభ్యులందరితోపాటు గ్రామ ప్రజలందరూ సుఖసంతో సంతోషాలతో ఉండాలని పాడి పంటలతో పచ్చని పైర్లతో కోటపాడు గ్రామం కలకలలాడాలని మౌలాలి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చిలకల వెంకటసుబ్బమ్మ తెలియజేశారు.

## హరివరం గామంలో సుపరిపాలన కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఉయ్యాలవాడ మండలం ఆదివారం గ్రామంలో టీడీపీ సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం 7 వ బూతు ఇంచార్జ్ మద్దూరి పెద్ద చంద్రాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులను కలిసి టీడీపీ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చి నెరవేర్చిన హామీలను గురించి వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్నదని బూత్ ఇన్చార్జి పెద్ద చంద్రాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరూరా . . వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల గద్దల చప్పుడు మొద్దునిద్రలో కలసపాడు రెవిన్యూ అధికారులు సిబ్బంది

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గం లో కాశినాయన , కలస పాడు , బి కోడూరు , గోపవరం, పోరుమామిళ్ళ , బద్వేల్ మండలలో ఎక్కడ చూసిన గత ఐదేళ్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వందల ఎకరాలు ప్రభుత్వ భూములు , వంకలు , కుంటలు , కొండ పోరంబోకు భూములు అన్యాక్రాంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మరో భారీ భూ కుంభకోణం కలసపాడు మండలం ఎగువ రామపురం పంచాయితీ పరిధిలో కొత్త కోట , గంగాయపల్లె , రెడ్డి పల్లె రెవిన్యూ గ్రామాలలో సుమారు 100 కోట్ల విలువ చేసే దాదాపు 200 ఏకరాలు ప్రభుత్వలు , కొండ పోరంబోకు , వాగులు , వంక్కలు, కబ్జా కాండ కలస పాడు మండల అధ్యక్షులు భర్త , బోదనబోయిన , నారాయణ , ఎగువ రామాపురం మాజీ సర్పంచ్ బోడెద్దుల బాల అంకి రెడ్డి , (అలియాస్ బాలుడు ) భూ ఆక్రమణకు పాల్పడినట్లు వారి పైన రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని మండల డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందచేసిన కూటమి నాయకులు గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందా రెడ్డి , తమ్ముడు సత్య నారాయణ రెడ్డి అతని కుటుంబ సభ్యులు భూ దోపిడీలపై వరుస కథనాలు ప్రచురించిన " నవ భూమి " పత్రిక భూ కబ్జాల చేసిన వారిపై జిల్లా ఉన్నత అధికారులు తూతూ మంత్రంగా విచారణ చేసి వెళ్లిపోతున్నారు అనే ఆరోపణలు బలంగా ఉన్నాయి జిల్లా కూటమి నాయకులు భూకబ్జాలు పాల్పడిన వైఎస్ఆర్సిపి నాయకులకు అండదండలు ఉండడంతో ఎటు తేల్చకుండా చుట్టపు ఇంటికి వచ్చినట్లు రెవిన్యూ అధికారులు వచ్చి వెళ్లిపోతున్నారు అనే భావన ప్రజల్లో నాటుకున్నదిగద్దొస్తుందని . . దొరక్కుండా చిన్నారులంతా దాక్కుంటారు. ఇలా జగనన్న అధికారంలోకి రాగానే ఆయన అనుచరులు ఊరు రా . . బూచోళ్ళుగా మారి ఖాళీ జాగా , ప్రభుత్వ భూములు కనిపించిన పాగవేశారు. వారి కన్ను తమ భూములపై పడకూడదని ప్రజలు దేవుని ప్రార్థిస్తున్నారు. వారు ఎంత కోరుకున్న పూర్తిగా గద్దల మారిన వైఎస్ఆర్సిపి నేతలు నుంచి తప్పించుకోలేకపోతున్నారు, కనిపించిన ప్రభుత్వ , కొండ పోరంబోకు, వాగులు వంకలు సైతం తన్నుకు పోతున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని గత వైఎస్ఆర్



సీపీ ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలో బద్వేల్ నియోజవర్గంలోని కాశినాయన , బి కోడూరు , కలస పాడు , పోరుమామిళ్ళ , గోపవరం , బద్వేల్ మండలలోని ప్రభుత్వ భూములు , ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా భూ ఆక్రమణకు పాల్పడినారు. గతంలో నవ భూమి దినపత్రిక బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందా రెడ్డి , తమ్ముడు సత్య నారాయణ రెడ్డి అతని కుటుంబ సభ్యులు , ఎమ్మెల్సీ గోవిందా రెడ్డి సొంత ఇలాకాలో అతని స్వగ్రామం అయిన వరికుంట్ల పంచాయితీలో పరిధిలో అతని అండ చూసుకొని అతని తమ్ముడు కాశినాయన , మండల జడ్పిటిసి సభ్యుడు సత్య నారాయణ రెడ్డి అతని పెదనాన్న కొడుకు పెద్ద సత్య నారాయణ రెడ్డి ఇద్దరు కలిసి సుమారు 100 ఎకరాల కొండ పోరంబోకు , ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఎలాటి భూ యాజమాన్య పత్రాలు లేకున్నా అక్కడ అరటి , మినుము , వివిధ రకాల పంటలు వేసుకొని చుట్టూ ముళ్ళ కంచ ఏర్పాటు చేసుకొని , జలసిరి పథకం కింద బినామీ పేర్ల మీద ఉచిత బోర్లను తమ భూములో వేసుకొని సాగుచేస్తున్నారు. ఈ విషయంపై గతంలో వివిధ పత్రికలో లో పలు మార్లు వచ్చిన జిల్లా స్థాయి అధికార్లు వచ్చి తూ తూ మంత్రంగా విచారణ చేసి వెళ్ళి పోతున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం . అదే ఏ అండ లేని బీదవాళ్ళు కొంత మేరకు ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగుచేస్తే అలాంటి వారిపై ఒంటి కాలు మీద వచ్చే రెవెన్యూ అధికారులు పలుకుబడి రాజకీయా అండదండలు ఉన్న ఏ ఒక్కరి పైన కూడా చర్యలు తీసుకోలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. బుదవారం కలసపాడు మండలం ఎగువ రామాపురం గ్రామపంచాయతీ పరిధిలోని , కొత్త కోట , రెడ్డి పల్లె , గంగాయపల్లె రెవెన్యూ గ్రామాలలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు అయినటువంటి ప్రస్తుతం కలసపాడు మండల అధ్యక్షులు భర్త , బోధన బోయిన నారాయణ అతను రెడ్డి పల్లె గ్రామానికి చెందిన అతని కుటుంబ సభ్యులు అతని అనుచరుల పేర్లు, మీద సుమారు 100 కోట్ల విలువ చేసే 150ఎకరాలు , ఎగువ రామాపురం మాజీ సర్పంచ్ బోడెద్దుల , బాల అంకిరెడ్డి , కుటుంబ సభ్యుల పెర్ల మీద సుమారు 50 ఎకరాలకు పై గా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంట్లు గత ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని వందలాది ఎకరాలను పట్టాలు చేయించుకున్నారు. వందల ఎకరాలు బినామీ పేర్లతో పట్టాలు పొందిన వీరి పై రెవెన్యూ అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సమగ్ర విచారణ చేసి భూమి లేని నిరుపేదలకు భూములను ఇవ్వాలని వారు కూటమి నాయకులు అయిన బా వీర రెడ్డి , నాయబ్ రసూల్ , శ్రవణ్ ,తదితర కూటమి నాయకులు కోరారు. మండల డిప్యూటీ తహశీల్దారు మోహన్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. గత ఐదేళ్లలో జగన్ పాలనలో వైఎస్సార్ పార్టీ నాయకులు , ప్రభుత్వ , ప్రవేట్ భూములను అన్యాంగా లాకున్నారు. మా భూములు కబ్జాకు గురయ్యాయని

కాపాడండి అంటూ అటు రెవెన్యూ అధికారులు , ఇటు పోలీసులు అధికార్లు దృష్టికి తీసుకువెళ్లినా కూడా పట్టించుకోని నాథుడు లేడు ఎందుకంటే ఆ రెండు శాఖలు అప్పట్లో వైఎస్సార్ పార్టీ నేతల జేబు సంస్థ గా ఉండేది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక గత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు భూ కబ్జాలు అన్నింటిని బయటకు తీసి ప్రజల ముందు ఉంచుతామని కూటమి నాయకులు పేర్కొన్నారు

## ఎస్సై మహమ్మద్ రఫీని మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకుడు. సవరం నాగ ముని.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



రుద్రవరం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ రఫీని రుద్రవరం మండలం హరి నగరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సవరం నాగముని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం హరినగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సవరం నాగ ముని పోలీస్ స్టేషన్ కి వెళ్లి శాలువా పూలమాలతో ఎస్సై మహమ్మద్ రఫీ నీ సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు సవరం నాగ ముని మాట్లాడుతూ పోలీస్ శాఖకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు.

## 15,000 మంది గ్రామస్థాయి నేతలతో జులై 4న ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభ

**ఉదయం న్యూస్ వనపర్తి**



జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు దిగ్విజయంగా నడుస్తున్నందునఅన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనంఈ సభకు హాజరుకానున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారులి అదే రోజున గాంధీ భవన్ లో పీసీసీ, పీఏసీ సమావేశాల తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గౌరవనీయులు డాక్టర్ మల్లురవి.

## ఎంపీపీ గారు తన సొంత స్థలాన్ని సైతం సి. సి. రోడ్డు కోసం దానం చేయడం జరిగినది

మొట్టి వీధిలో సి.సి. రోడ్ల నిర్మాణం పూర్తి ప్రారంభించిన గొనెగండ్ల ఎంపీపీ టి. నసురుద్దిన్ గారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



గొనెగండ్ల మండల పరిధిలోని మొట్టి వీధిలో ఎంపీపీ నిధులతో నిర్మితమైన సి.సి. రోడ్లను మండల అధ్యక్షులు శ్రీ టి. నసురుద్దిన్ గారు బుధవారం ప్రారంభించారు. స్థానిక ప్రజల దశాబ్దాల రోడ్డు నిర్మాణం కోసం స్థలం దానం చేసి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ఆ కలను నెరవేర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శి శ్రీ టి.కె. బందే నవాజ్ గారు మాట్లాడుతూ "ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు తీసుకుంటున్న ప్రణాళికా దృక్పథమే ఇలాంటి అభివృద్ధి పనులకు మూలధార. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ టి.నసురుద్దిన్ గారు మాట్లాడుతూ "ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే మా లక్ష్యం. ప్రజలకు మరింత సౌకర్యవంతమైన జీవనం అందించేందుకు ఎంపీపీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నాం.మాజీ ముఖ్యమంత్రి గారి ఆశయాలను గ్రామస్థాయిలో ప్రతిబింబించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం" అని వెల్లడించారు.



## అక్కా నీ బిడ్డ ఆరోగ్య బాధ్యత నాది..

**ఉదయం న్యూస్ వనపర్తి**

కూసుమంచి : మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలుసుకున్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశురాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యాంతమై తన బాధను చెప్పుకున్నారు. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్ల తో మాట్లాడి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ పండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడకు అక్కా నేను అండగా ఉంటానని చూసుకుంటనని హామీ ఇచ్చారు.

## బద్వేల్‌లో తెలుగుదేశం పార్టీ సూపరిపాలన



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

సుపరిపాలనలో తొలి అడుగు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం బద్వేలు మున్సిపాలిటీలోని 18 వ వార్డు సుందరయ్య కాలనీ, త్యాగరాజ్యా కాలనీలలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితిష్ రెడ్డి నీకు పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందించిన పథకాలను వివరించుకుంటూ అందించబోయే పథకాల గురించి చెబుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధి సంక్షేమం దిశగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న టిడిపి మాజీ ఎంపిటిసి బ్యాండ్ రామచంద్రయ్య



**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నరు,గోపాల్ పేట పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్ ను గ్రామ యాదవ సంఘం సమక్షంలో ఎన్నికైనందున ఎమ్మెల్యే గారు శాలువా తో సత్కరించి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్,ఉమ్మడి గోపాల్ పేట్ మండలలా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్య శీలా రెడ్డి,మాజీ జెడ్పిటిసి మంద భార్గవి కోటీశ్వర్ రెడ్డి,గోపాల్ పేట టౌన్ అధ్యక్షులు శివన్న,గంట వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఉప్పర్లపల్లె సొసైటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన ఉపర్లపల్లె గ్రామ టిడిపి నాయకులు అప్పా వేణు రాయల్ గురువారం రోజున పత్తికొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.అదేవిధంగా తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడును కూడా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణు మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ గా తనను ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు కు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ అభివృద్ధి కొరకు, రైతుల మరియు సొసైటీ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణు రాయల్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పర్లపల్లె టిడిపి నాయకులు నీలా ప్రసాద్,నీలా మనోహర్,విధ్యా కమిటీ చైర్మన్ టైలర్ కంబగిరి,ఎస్టీ సెల్ నాయకులు రాము నాయక్,రాతన మైరాముడు,సుంకప్ప, సోమశేఖర్ గౌడ్,మల్లయ్య తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుగ్గలి ఎస్ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్య ప్రకాష్



**తుగ్గలి:ఉదయం న్యూస్:** తుగ్గలి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బాల నరసింహులు ను గురువారం రోజున తెలుగు యువత తుగ్గలి మండల అధ్యక్షుడు గిరిగెట్ల సత్య ప్రకాష్ తుగ్గలి పోలీస్ స్టేషన్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాను కప్పి పూలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్య ప్రకాష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా శాంతి భద్రత పరిరక్షణ కొరకు పోలీసులు కృషి చేయాలని,దీనికి ప్రజాప్రతినిధుల మరియు ప్రజల సహకారం తప్పకుండా ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై బాల నరసింహులు మాట్లాడుతూ అందరి సహకారంతో మండల వ్యాప్తంగా శాంతిభద్రతలకు ఎలాంటి విగాథం కలుగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.సమాజంలో అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,గిరిగెట్ల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కడపలో ఘనంగా జరిగిన వైఎస్సార్సీపీ జిల్లా సర్వసభ్య సమావేశం

## హాజరైన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు నాయకులు


**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




కడప నగరంలోని రామాంజనేయపురంలో నూతన వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా సర్వసభ్య సమావేశం మరియు "రీ కాల్ చంద్రబాబు" మేనిఫెస్టో కార్యక్రమం గురువారం వైసీపీ అతిరథ మహారద నాయకుల మధ్య ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశంలో మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి గారు, మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి.అంజాద్ భాషా గారు, కడప నగర మేయర్ శ్రీ కె. సురేష్ బాబు గారు, రాజంపేట ,బద్వేల్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గారు, దాసరి సుధా గారు, ఎమ్మెల్సీలు డి.సి. గోవింద్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, రామసుబ్బారెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యేలు రఘురాం రెడ్డి, రాచమల్ల శివప్రసాద్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు.ఇందులో భాగంగా పార్టీ నాయకులుకు,కార్యకర్తలకు, అభిమానులకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్రజల్లో చైతన్యం పరచాలని మరియు ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఎంత మేర నెరవేర్చారు ప్రజలకు అడిగి తెలుసుకోవాలన్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమవుతున్న ఏ ఒక్క పథకం అమలు చేయకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన సానుభూతి పరుల పైన అక్రమ కేసులు అమలు చేయడంలో ముందుందని అన్నారు.కడప పార్లమెంట్ పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి గారు, కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, కో ఆప్షన్ మెంబర్లు, వైఎస్సార్సీపీ అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# షీటీమ్, భరోస,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్ ఐపీఎస్

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఈవిటీజింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి పిల్లల, మహిళల రక్షణకు మేమున్నామని పూర్తి నమ్మకం, భరోసా కల్పించాలి షీటీమ్ భరోస సిబ్బంది మహిళల రక్షణ చట్టాల గురించి స్కూల్, కాలేజీలలో అవగాహన కల్పించాలిమహిళలు, పిల్లల రక్షణకు షీటీమ్, భరోస, సిబ్బంది స్నేహిత సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల రక్షణకు మేమున్నామని భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ షీటీమ్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సిబ్బందితో 2025 జనవరి 1 నుండి జరిగిన కేసుల పూర్వపరాలు పరిశీలించి బాధితులకు జరిగిన న్యాయం, ముద్దాయిల మీద పెట్టిన కేసులు గురించి రాబోయే రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కేసు మొదటి నుండి చివరి వరకు ప్రతి దశలో మెరుగుపడాల్సిన పరిస్థితి వారికి పోలీసు విభాగం మరియు రెవెన్యూ విభాగం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ఆర్థిక సాయం, హెల్త్ చికిత్స అన్ని విధానాల గురించి సమీక్ష నిర్వహించిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. షీటీమ్స్ మరింత సిబ్బందిని కేటాయించాలని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజల రక్షణకు పోలీసులు ఇంకేమైనా చర్యలు తీసుకోవాలా అని అడిగి తెలుసుకోవాలని సూచించారు. స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల యొక్క మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలని ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలని సూచించారు.మహిళలకు, ఆడపిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి.

షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు గ్రామాలలో, కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దేవాలయాలు, నల్ల చెరువు, తాళ్ల చెరువు, ప్రజా వైద్యశాల పార్క్, రాజీవ్ పార్క్, ఏకో అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని

మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డి ఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సెల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఏ హెచ్ టి యు, ఎస్సై, అంజద్, షీటీమ్, ఏ హెచ్ టి యు, భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయం లో ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలి.!

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ప్రకృతి వైపరీత్యాలు ప్రమాదాలు, దుర్ఘటన సమయంలో ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

రెవిన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని 120 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్. సి. సి వాలంటీర్లకు 12 రోజులపాటు ఇవ్వనున్న ఆపదమిత్ర శిక్షణను గురువారం బీసీ స్టడీ సర్కిల్లో ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదం జరిగే అవకాశాలను ముందుగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం చాలా ముఖ్యమని అన్నారు. ప్రమాదాలు ఎదుర్కునేందుకు మొదటిదఫాలో గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. రెండవ దఫాలో డిగ్రీ కళాశాల స్థాయి, ఎన్. సి. సి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

ఆపదమిత్ర శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ, సైబర్ తదితర అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను ఇవ్వనున్నామని అన్నారు.

ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదమిత్ర శిక్షణ తీసుకున్న వారు ప్రమాదాల నివారణకు ముందుంటారని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.

# భద్రతతో కూడిన ప్రయాణానికి భరోసా-మహిళా చేతులో పాసుపత్రాస్త్రం శక్తి వ్యాప్

## శక్తి యాప్ ద్వారా మహిళ రక్షణ

## విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మైదుకూరు పోలీసులు

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్

## ఎస్,బి,ఎస్,వై,ఎం,డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్



**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగానే మైదుకూరులోని వనిపెంటరోడ్ లో ఉన్న శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మైదుకూరు అర్బన్ పోలీస్ ఎస్సై సుబ్బారావు విద్యార్థులకు శక్తి యాప్ ద్వారా ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.

బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని ఎస్సై సుబ్బారావు సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ మహిళా చేతిలో పసుపత్రాస్త్రం శక్తి యాప్ అని మనం ఎక్కడున్నా ఎక్కడికి వెళ్తున్న ఏదైనా ప్రమాదమని అనిపిస్తే రక్షణ కొరకు యాప్ అప్లికేషన్ పై క్లిక్ చేస్తే చాలు, నిమిషాల్లో పోలీస్ రక్షణ అందుబాటులో ఉంటుందని భద్రతతో కూడిన ప్రయాణానికి భరోసా అందరికీ అందుబాటులోకి రాష్ట్ర పోలీసులు తీసుకురావడం జరిగిందనిదేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 112, రహదారి భద్రత, సోషల్ మీడియా %డ% సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.

ఫోన్ ఊపినా పోలీసులు వస్తారు.. ఎస్వోఎస్,మీటఅత్యవసరపరిస్థితులు, ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని ఎస్వోఎస్ ఆప్షన్ను నొక్కితే, వెంటనే 10 సెకన్ల నిడివిగల వీడియో, ఆడియో ఆటోమేటిక్గా గా రికార్డై ఘటనా స్థలం లొకేషన్తో సహా పోలీసు కంట్రోల్ రూమ్కు సమాచారం చేరిపోతుంది. బాధితురాలు ఏ పరిస్థితుల్లో ఉన్నారో పోలీసులకు అర్థమవుతుంది. నిమిషాల వ్యవధిలో వారు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారు. యాప్ సెట్టింగ్స్ లోని 'హ్యాండ్ గెస్చర్' అనే ఆప్షన్ ఆన్ చేసి పెట్టుకుంటే, ఎస్వోఎస్ మీట నొక్కలేని పరిస్థితుల్లో ఉన్నా సరే, ఫోన్ అటూఇటూ గట్టిగా ఊపినా (షేక్ ట్రిగ్గర్) పోలీసు కంట్రోల్ రూము సమాచారం అందుతుంది.మహిళలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఆటోలు, క్యాబ్లు లేదా ఇతర వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో సురక్షిత ప్రయాణం కోసం యాప్లోని 'సేఫ్ ట్రావెల్' ఆప్షన్ ను ఎంపిక చేసుకోవాలి. అందులో 'న్యూ ట్రాక్ రిక్వెస్ట్'లోకి వెళ్లి ఆమె బయల్దేరిన ప్రాంతం, గమ్యస్థానం వివరాలు, వెళ్తున్న వాహనం నంబరు తదితరాలు నమోదు చేయాలి. వాహనాన్ని, ఆ మార్గాన్ని పోలీసు కంట్రోల్ రూం నుంచి గమనిస్తారు. వాహనం నిర్దేశిత మార్గంలో వెళ్తుందో లేదో పర్యవేక్షిస్తారు. వేరే మార్గంలో వెళ్తుంటే, వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, ఆమెను కాపాడతారు.

పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండానే ఫిర్యాదు.. గివ్ ఏ కంప్లైంట్

మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుస్టేషన్కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఈ యాప్ ద్వారా పోలీసులకు ఫిరా చేయొచ్చు. 'గివ్ ఏ కంప్లైంట్' విభాగంలోకి వెళ్లి, జిల్లా, పోలీసుస్టేషన్ ను ఎంపిక చేసుకోవాలి. ఏ అంశంపై ఫిర్యాదు చేస్తున్నారో పేర్కొని, మీ వివరాలు నమోదు చేయాలి. కాగితంపై రాసిన లేదా టైప్ చేసిన ఫిర్యాదు ప్రతిని అప్లోడ్ చేయాలి. దాన్ని పరిశీలించి, పోలీసులు మిమ్మల్ని సంప్రదిస్తారు. వేధింపులు, గృహహింస, అత్యాచారం, లైంగిక దాడులు, ఈవ్ టీజింగ్, పరువు హత్య, యాసిడ్ దాడులు, మానవ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, బాల్య వివాహాలు, అపహరణలు, సైబర్ బుల్లీయింగ్, ఫొటో మార్ఫింగ్ తదితర నేరాలపై ఫిర్యాదు చేయొచ్చు.

కుటుంబ కౌన్సెలింగ్ పొందొచ్చు

గృహహింస, కుటుంబ తగాదాలు, మద్యం మత్తులో భర్త వేధింపులు తదితర నేరాలపై ఫ్యామిలీ కౌన్సెలింగ్ తీసుకునేందుకు ఈ యాప్ ద్వారా కోరవచ్చు.

చిన్నారులు అదృశ్యమైతే, ఆచూకీ కనుగొనేందుకు.. వారి పేరు, వయసు, చివరిసారిగా చూసిన లొకేషన్, ఫొటో తదితర వివరాలు అప్లోడ్ చేస్తే పోలీసులు స్పందించి చర్యలు తీసుకుంటారు.

ఆపదలో ఉన్నప్పుడు అత్యవసర సమాచారాన్ని పంపేందుకు వీలుగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులవి ఐదుగురి ఫోన్నంబర్లను ఈ యాప్లో నమోదు చేసుకోవచ్చు. ఎస్వోఎస్ సందేశం పంపినా, సేఫ్ ట్రావెల్ ఆప్షన్ వినియోగించినా, పోలీసులతో పాటు ఈ ఐదు నంబర్లకూ మెసేజ్ వెళ్తుంది.

బహిరంగ మద్యపానం, గంజాయి,

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలు, గురుకుల జూనియర్ కళాశాలు, సంక్షేమ వసతి గృహాల్లో

### అన్ని సౌకర్యాలు సమకూర్చి విద్యార్థుల అడ్మిషన్లు పెంచాలని

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నుండి మంజూరైనా నిధులను కళాశాలలకు పెయింటింగ్, టేబుల్స్, డ్యూయల్ డెస్క, విండోస్ రిపేర్ చేయించుకోవాలని అధికారులకు తెలిపారు. ఇంజనీరింగ్ ఏజెన్సీ నిర్వహించే అన్ని పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. అత్యవసర తాగునీటి వసతి, మరియు మరుగుదొడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని ఇంజనీరింగ్ ఏజెన్సీ కావలసిన వాటికి ఎస్టిమేట్ తయారు చెయ్యాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి కళాశాలకు రావడానికి బస్ సౌకర్యం కోసం ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ అర్టిసి అధికారులతో సమావేశం నిర్వహించి కావలసిన రూట్ల కు బస్ సౌకర్యం మరియు కొన్ని కళాశాలలకు బస్ పరిధి పెంచేందుకు నోట్ తయారు చేసి ఆయా రీజనల్ మేనేజర్ లెటర్ పెట్టాలని తెలిపారు. జూనియర్ కళాశాల మరియు అన్ని హాస్టల్ లలో అన్ని సౌకర్యాలు సమకూర్చి ఒక్క సీటు మిగలకుండా విద్యార్థులు చేరేందుకు చర్యలు తీసుకోవాలి. అధికారులు మరియు ప్రిన్సిపల్స్ విద్యార్థుల పట్ల మాన వీయ కోణం లో ఆలోచించాలని, గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ మరియు కొన్ని కళాశాలలో రాత్రి వేళల్లో ఆకతాయిలు చేరి మద్యం తాగుతూ, కిటికీలు, డోర్, టాయిలెట్స్ ఇతరత్రా ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని తెలపగా సీసీ కెమెరాల పిట్టింగ్ చేసుకోవాలని పోలీస్ అధికారులకు లెటర్ పెట్టి పికెటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థుల భద్రతలో రాజిపడవద్దని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిబిసిడీవో నాగరాజమ్మ, డిఎస్సిడిఓ కవిత, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని సంక్షేమం రాష్ట్రంలో అమలు అవుతుంది : ఎంపీ కేశినేని శివనాథ్



ఉదయం న్యూస్:%-% విజయవాడ

వైసిపి పాలనలో అథోగతి పాలైన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అమలు చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రెండవ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల మోడల్ కాలనీలో గురువారం నిర్వహించారు. నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్య బోస్, టిడిపి కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, టిడిపి కంచికచర్ల పట్టణ అధ్యక్షుడు వేమా వెంకటరావు నందిగామ టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాములతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ఎంపీ కేశినేని శివనాథ్ కి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు. మోడల్ కాలనీలో వాటర్ ట్యాంక్ లేక తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బంది ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి రాగా..త్వరలో వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రారంభోత్సవం చేయటానికి వస్తానని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు.

## ఆణిముత్యాలు సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

రాయచోటి, జూలై 03: (ఉదయం ప్రతినిధి)





ఉత్తమ ఫలితాలు సాధిస్తూ మెరుగైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు రాయచోటికి చెందిన శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. ప్రతి విభాగంలోనూ అత్యుత్తమ మార్కులు సాధించి ర్యాంకుల పంట పండిస్తున్నారు ఈ కళాశాల ఆణిముత్యాలు. కరువు ప్రాంతమైన రాయచోటిలో విద్యా కుసుమాలుగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు తీసుకువస్తూ కళాశాలకే వన్నె తెస్తూ అందరిచే ప్రశంసలు అందుకుంటున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల( అటానమస్ ) తృతీయ సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక శాతం మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటిలాగే యూనివర్సిటీ విడుదల చేసిన తృతీయ సంవత్సర ఫలితాలు యందు కూడా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ పరిధిలో కళాశాలను అగ్రస్థానంలో నిలబెట్టారని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులను మరియు కళాశాల అధ్యాపకులను అభినందించారు.
తృతీయ సంవత్సర రెండవ సెమిస్టర్ ఫలితాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో సయ్యద్ సనా సాజియా 94.94 శాతం తో మొదటి ర్యాంకు, కలకడ సఫియా 89.89 శాతంతో రెండవ ర్యాంకు, పఠాన్ ముస్కాన్ 89.46 శాతంతో మూడవ ర్యాంకు మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి షేక్ మూలింటి సబిహ 89.5 శాతంతో మొదటి ర్యాంకు, ఎస్ హుమేర 87 శాతంతో రెండవ ర్యాంకు, ఎం. వెంకట పవిత్ర 86శాతంతో మూడవ ర్యాంకు సాధించారని తెలియజేశారు. కళాశాలలో అకాడమిక్ అంశాలతో పాటు, కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ రీజనింగ్ విభాగాలలో ప్రత్యేక శిక్షణ కల్పించి ఉద్యోగ ఉపాధి కల్పిస్తున్నామని తెలియజేశారు. ఫలితాల యందు ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి .బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటరమణ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బాగాధిపతి శుభహాన్ , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి %రూ%. కరుణాకర్ వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

## తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల నందు విద్యార్థులకు యూనిఫామ్ లను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు




ఉదయం న్యూస్ వనపర్తి

ఈరోజు మధిర పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్, టై, బెల్టులను మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కె షమీం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క తెలంగాణలో విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతోటి ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లు ఖర్చుపెట్టి అన్ని వసతులతో ఈ ప్రాంతంలో ఉన్న పేద విద్యార్థులందరూ చదువుకునే విధంగా గురుకుల పాఠశాలను నిర్మాణం చేయటం జరుగుతుంది అన్నారు.. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మెదటి సంవత్సరం %-% 58 స్కూళ్లు, రూ.11,600 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, గురుకుల విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40%, కాస్మొటిక్ ఛార్జీలు 200% రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగింది, పేద విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో విద్య, ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ హబ్‌లుగా అభివృద్ధి చేయటం, గ్రామీణ యువతకు గ్రీన్ స్కిల్స్ శిక్షణ, ఇవన్నీ తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి ఆలోచనల్లో భాగం.అన్నారువిద్యార్థుల భవిష్యత్తే %-% రాష్ట్ర భవిష్యత్తు అని మెరుగైన విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని, మన నియోజకవర్గంలో ఎరుపాలెం మండలంలో ఇంకో గురుకుల పాఠశాలకు ఏర్పాటు కు ప్రణాళిక సిద్ధం చేశారు. మధిర పట్టణంలోని జూనియర్ కాలేజ్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నారని అన్నారు, మల్లు భట్టి విక్రమార్క మధిరకు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, పాలిటెక్నిక్ కాలేజ్, గురుకుల పాఠశాలలు మధిర నియోజకవర్గం లో ఏర్పాటు చేశారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గురుకుల పాఠశాల విద్యార్థులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్యం చేయించటం కోసం ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, భాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర, మైలవరపు చక్రి తిరువేదుల రమేష్ అధ్యాపక సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# అబద్దాల వైరస్ రేవంత్ రెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి




ఆరు గ్యారంటీలు, 420హామీలకు తిలోదకాలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ. 18,19వార్డుల పర్యటనలో ఉంగ్లం. తిరుమల్,గంధం.పరంజ్యోతి. నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు ఈరోజు పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో బి.ఆర్.ఎస్ శ్రేణులు పర్యటించారు. ప్రజలను కలసి వారి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉంగ్లం. తిరుమల్,పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హయాంలో పాత పట్టణం అన్ని హంగులతో సుందరంగా కొత్త పట్టణంగా ఏర్పడ్డదని,రోడ్ల విస్తరణ,నల్ల చెరువు ట్యాంక్ బండ్ ,ఆలయాల పునర్నిర్మాణం ,సి.సి.రోడ్లు, విద్యుత్తు ,మంచినీటి సరఫరాతో ప్రజలు సంతృప్తి చెందారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు,మంచినీటి సరఫరా లేక నానా అవస్థలు పడుతున్నారని ఘాటుగా విమర్శించారు.
కాంగ్రెస్ నాయకులు వార్డులోకి వస్తె ఆసరా పింఛన్ల పెంపు,మహిళలకు 2500,ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అవకతవకలపై నిలదీయాలని పిలుపుని చ్చారు. అభివృద్ధి కొనసాగా లంటే బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మాజీ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్,వార్డ్ నాయకులు మురళీ సాగర్, ప్యాట. తిరుపతయ్య, మొగులాలి ,పట్టణ నాయకులు సూర్యవంశం .గిరి,మంద రాము,డ్యానియల్, రామకృష్ణ, బాలరాజు,రామస్వామి, ఎ.కె.పాషా ,బెంగాలీ.రఘు, అనాపటి. రాము,తోట.శ్రీను,జానకి రామ్ తదితరులు ఉన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీ నీ ఆదర్శ మున్సిపాలిటీగా మారుద్దాం






ఉదయం న్యూస్ వనపర్తి.

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిరూ.234 కోట్ల తో నియోజకవర్గం అభివృద్ధికి కంకణ బద్దులమై పనిచేస్తున్నాం వనపర్తి అభివృద్ధి కి కంకణ బద్దులమై పనిచేస్తున్నామని నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారుగురువారం ఉదయం ఎమ్మెల్యే మేఘారెడ్డి,ఆర్డీవో తాశీల్దార్మున్సిపల్ కమిషనర్ తో కలిసి వనపర్తి జిల్లా కేంద్రంలో నీ వివేకానంద కూడలి నుండి రామాలయం వరకు మార్నింగ్ వాక్ చేపట్టారువ్యాపార,వాణిజ్య,సముదాయజమానులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కి అవసరమైన రూ.234 కోట్ల ప్రణాళికల నివేదికలను సీఎం దృష్టి కి తీసుకెళ్లామని తెలిపారుమూడు సంవత్సరాల వ్యవదిలో ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ వనపర్తి మునివిపాలిటీ నీ ఆదర్శ మున్సిపాలిటీ గా మారుస్తామన్నారు వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు,వ్యాపారం,వాణిజ్య సముదాయాల యజమానులు సహకరించాలని కోరారు. మూడు నెలలో రూ.50 కోట్లతో 20 సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి చరిత్ర సృష్టించామన్నారు. హిందూ స్మశానావాటిక,రోడ్లు,మంచినీటి సరఫరా,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్సిపాల్ ఆధి కారులను ఎమ్మెల్యే సూచించారుఈ కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం,తాశీల్దార్ రమేష్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు,మున్సిపాలిటీ సిబ్బంది,అర్. అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు - పట్టించుకోని అధికారులు:- సీపీఐ

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి





బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో విచ్చలవిడిగా ప్రధాన రహదారుల్లో మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుళ్ళపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ...... మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రం చుట్టుపక్కల, పోలేరమ్మ గుడి, స్వామి నివాస గృహ పరిధిలో మరియు అమ్మవారి శాల బాలికల వసతిగృహం పక్కన, విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుపుతున్నారని, కూల్ డ్రింక్ షాప్ లలో కూల్ డ్రింక్స్ అయినా దొరుకుతాయో లేదో తెలియదు కానీ మద్యం మాత్రం కచ్చితంగా దొరుకుతుందని కొందరు వ్యక్తులు కేవలం మద్యం కోసమే బంకులు ఏర్పాటు చేసుకున్నారని, కొంతమంది నాయకుల అండదండలతో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని నిత్యం ప్రజలు, పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు, పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు జరుగుతుండడంతో ప్రజలు, విద్యార్థులు, భక్తులు తిరగాలంటే భయపడుతున్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవస్థానం చుట్టుపక్కల ఐదు కిలోమీటర్ల వరకు మద్యం విక్రయించకూడదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ పుణ్యక్షేత్రం చుట్టుపక్కలనే మద్యం ఏరులై పారుతోందని బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేసుకొని మద్యం అమ్మకాలు జరుపుతున్నారని బెల్ట్ షాపులపై పోలీసులు చర్యలు తీసుకోని క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు
నామమాత్రంగా జరుగుతున్నయని,విక్రయదారులు మరలా యధావిధిగా మద్యం విక్రయాలు జరుపుతున్నారని ఆయన తెలిపారు. మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో త్రాగడానికి నీళ్లు దొరకవేమో గాని మద్యం మాత్రం విచ్చలవిడిగా దొరుకుతుందని వెంటనే బెల్టు షాపులు మూసివేసి విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. పోలీస్ అధికారులు ఎక్సైజ్ శాఖ అధికారులు మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా బెల్టు షాపులు రద్దు చేయాలని ఆయన కోరారు.

# బద్వేల్‌లో తెలుగుదేశం పార్టీ సూపరిపాలన

**ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చెప్పిన నాయకులు కార్యకర్తలు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



సుపరిపాలనలో తొలి అడుగు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం బద్వేలు మున్సిపాలిటీలోని 18 వ వార్డు సుందరయ్య కాలనీ, త్యాగరాజ్యా కాలనీలలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితిష్ రెడ్డి నీకు పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందించిన పథకాలను వివరించుకుంటూ అందించబోయే పథకాల గురించి చెబుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధి సంక్షేమం దిశగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి చంద్రబాబు గారు అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషిచేసే చంద్రబాబుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోసన్న బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, రైస్ మిల్ ప్రసాద్, జీవీ సుబ్బారెడ్డి, యానాద రెడ్డి, మిత్తి కాయల రమణ, లకిడి విజయ్, శివయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జీవితానికి చైతన్య దీపిక భగవద్గీత

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ప్రతి మనిషి జీవితానికి చైతన్య దీపిక భగవద్గీత అని ఆ భగవద్గీత విజ్ఞాన భాండాగారమని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు చాపాటి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు బ్రహ్మం గారి మఠం లోని పాతూరులో నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమంలో భాగంగా మూడవరోజు భగవద్గీత అనే అంశంపై ఆయన విపులంగా విశదీకరించారు ఈ సందర్భంగా ఆయన ప్రస్తావిస్తూ సకల మానవ శ్రేయస్సు కోరే గ్రంథం భగవద్గీత అని విజ్ఞానాభివృద్ధి ,మానవీయత అలవడుతుందనిఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు గారి పర్యవేక్షణలో జరిగినది ఈ కార్యక్రమంలో కందిమల్లాయపల్లెకు చెందిన పుర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనతో ప్రజల్లో సంతృప్తి.

## ఎమ్మెల్యే బీవి జగనేశ్వర్ రెడ్డి వెల్లడి

**జగన్ పాలనతో నష్టపోయిన ప్రజలు**

**చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం**

**ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం అందించాం**

**రైతులకు నాణ్యమైన యూరియా అందిస్తాం**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు**



కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలతో రాష్ట్ర ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, భావితరాల భవిష్యత్తు కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 19వ వార్డు ఇంద్ర నగర్ లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పర్యటించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు కరపత్రాలను అందించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడుతూ సుపరిపాలన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం నగదు అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత ఎమ్మెల్యే గాజుల ప్రాజెక్టు ఒక చుక్క నీరు తెచ్చిన పరిస్థితి లేదని, ఏడది కాలంలో నిండుకుండల నింపి పెట్టడం జరిగిందన్నారు. మరో నాలుగేళ్లలో మరిన్ని మంచి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ముందుకు వస్తామని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా పట్టణానికి 24 గంటలపాటు తాగునీరు అందించి కార్యక్రమాన్ని శ్రీకారం చూడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి అందిస్తున్నామని తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని సొసైటీల ద్వారా నాణ్యమైన యూరియా అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు యూరియా ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్, పార్టీ కౌన్సిలర్లు, ఇంచార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వాహనం నడిపి మరణిస్తే ఇన్సూరెన్స్ కంపెనీ బీమా చెల్లించాల్సిన అవసరం లేదు.?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ఆక్సిడెంట్‌లో మరణించిన వ్యక్తికి రూ.80 లక్షలు చెల్లించాలంటూ ఇన్సూరెన్స్ కంపెనీ పట్ల దాఖలైన పిటిషన్ విచారణలో సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు.
2014వ సంవత్సరం కర్ణాటక రాష్ట్రంలో రవిషా అనే వ్యక్తి, అతి వేగంగా,నిర్లక్ష్యంతో కారు నడిపి మరణించగా,ఇన్సూరెన్స్ కంపెనీ రూ.80 లక్షలు చెల్లించాలంటూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించిన బాధితుడి కుటుంబ సభ్యులు
ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి మరణిస్తే, వారి కుటుంబ సభ్యులు ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోలేరంటూ తీర్పు ఇచ్చిన కర్ణాటక హైకోర్టు
ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన బాధితుడి కుటుంబ సభ్యులు.
కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ, నిర్లక్ష్యంగా వాహనం నడిపితే దానికి ఇన్సూరెన్స్ కంపెనీ బాధ్యత వహించాల్సిన అవసరం లేదని తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు.

# తగ్గేదే లేదని మీనాక్షి నటరాజన్ కొండా దంపతుల:

**వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వరంగల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన అంతర్గత సంక్షోభంలో కొండా దంపతులు ఏ మాత్రం తగ్గాలని అనుకోవడం లేదు. కొండా దంపతులు కావాలా.. తాము కావాలో తేల్చుకోవాలని ఇతర నేతలు అల్టిమేటం జారీ చేయడంతో చివరికి మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు వారిద్దరిని పిలిచి మాట్లాడారు వివరణ తీసుకున్నారు.
కొండా దంపతులు కూడా పదహారు పేజీల్లో వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలపై, వారు చేస్తున్న వ్యవహారాలపై నివేదిక ఇచ్చారు.
తర్వాత మీడియాతో మాట్లాడి తాము తగ్గేది లేదన్న సంకేతాలు ఇచ్చారు. తాను బలహీవర్గాల ప్రతినిధినని ఎవరికీ భయపడబోనని కొండా మురళి స్పష్టం చేశారు. ఒకరిపై ఎప్పుడూ కామెంట్లు చేయమన్నారు. రేవంత్ రెడ్డి మరో పదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని కొండా మురళి విధేయత చూపారు. మంత్రికి సంబంధం లేకుండా ఆలయ కమిటీలు వేస్తున్నారు. మంత్రికి తెలియకుండా పోస్టింగ్ లు ఇస్తున్నారు. కడియం శ్రీహరి అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. పని చేసే వాళ్లపై రాళ్లు వేస్తారు. మేం ప్రజలకోసం పని చేస్తున్నామన్నారు.తన కుమార్తె రాజకీయాన్ని కొండా సురేఖ సమర్థించారు. ఎవరి రాజకీయాలు వాళ్లవని తన కుమార్తె పరకాల నుంచి రాజకీయాలు చేయాలనుకుంటున్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను బతికించడమే కొండా మురళి ఉద్దేశం. రాహుల్ ను ప్రధాని చేయడం, రేవంత్ అన్నను పదేళ్లు సీఎంగా ఉండటం నా ఉద్దేశం. లోకల్ బాడీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో అన్ని కాంగ్రెస్ గెలిచేలా పని చేస్తామన్నారు. కొండా మురళికి ఎమ్మెల్సీ కి అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు.మీనాక్షి నటరాజన్ దగ్గర కూడా వారు ఏ మాత్రం తగ్గలేదు. ఇతర నేతలపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. దీంతో ఇతర నేతలు, కాంగ్రెస్ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# ఎరువుల కొరత భరించలేని స్థితికి రైతులు వ్యవసాయ శాఖ వైఫల్యం తారాస్థాయికి చేరింది

**రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాలు ఆగవు: గడ్డం నారాయణరెడ్డి**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి గారు మాట్లాడుతూఈ మాసం ఆరంభంలో విస్తారంగా కురిసిన వర్షాల నేపథ్యంలో రైతులు ఖరీఫ్ పంటల సాగుకు తలపడుతున్న నేపథ్యంలో, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని రైతులు యూరియా ఎరువుల కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అనేక ఇన్‌పుట్ షాపుల వద్ద యూరియా అందుబాటులో లేకపోవడం, కొన్ని చోట్ల "కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తాం" అనే నిబంధన విధించడం అత్యంత ఖండనీయం. ఇది పూర్తిగా రైతులపై ఆర్థిక భారం మోపే తీరుగా వాణిజ్య ధోరణిలో వ్యవహరించడం అని వ్యాఖ్యానించారు.ఈ దుస్థితికి మూలకారణం ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడమేనని గడ్డం నారాయణరెడ్డి గారు విమర్శించారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి గ్రామానా వ్యవస్థాపితమైన రైతు భరోసా కేంద్రాలు, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంటలపై సలహాలు, తక్షణ సహాయం అందించే కేంద్రంగా పని చేసేవని గుర్తు చేశారు. కాని అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ ప్రభుత్వం ఈ కేంద్రాలను నిర్వీర్యం చేయడమే కాకుండా, వ్యవసాయ వ్యవస్థను పూర్తిగా గాడితప్పిం చింది అని ఆరోపించారు .అదేవిధంగా,సీడ్ పత్తి విత్తనాల విషయంలోనూ రైతులు మోస పోతున్నారని, ప్రముఖ కంపెనీలు తమ కొనుగోలు బాధ్యతల నుంచి తప్పించుకోవడం, "మేము పంట కొనము, మీ ఇష్టం" అంటూ బాధ్యతారహితంగా వ్యవహరించడం సీడ్ రైతులను ఆర్థికంగా ఖాళీ చేయడం అనే స్పష్టమన్నారు. ఈ తరహా నిర్వాకం కారణంగా పలుచోట్ల రైతులు పండిన పంటను అమ్ముకోలేరు ఎందుకంటే సీడ్ విత్తనాలు నేరుగా రైతులు అమ్మితే కేసులు పెట్టడం జరుగుతుంది.పంటను అమ్ముకోలేక అణచివేతతో దున్నేస్తున్నా, గొర్రెలతో మేపిస్తున్నా వ్యవసాయ శాఖ కనీస స్పందన చూపకపోవడం దురదృష్టకరమన్నారు.గతంలో మిరప విత్తనాల విషయంలో మొలకలేని విత్తనాల పంపిణీ వల్ల రైతులు తీవ్ర నష్టాలను భరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు. రైతులు ఫిర్యాదు చేసినప్పటికీ, వ్యవసాయ అధికారులు సకాలంలో స్పందించకుండా పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ పరిపాలనలో గారడీగా మారుతున్నాయని అన్నారు.ఈ నేపథ్యంలో గడ్డం నారాయణరెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన డిమాండ్లు ఉంచారు: యూరియా ఎరువులను రైతులకు ఎలాంటి షరతులు లేకుండా తక్షణం అందించాలి
కల్తీ విత్తనాల పంపిణీ చేసిన సంస్థలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి రైతులను వదిలేసిన కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇటువంటి నిర్వాకం చోటు చేసుకోకుండా చూడాలి. రైతు భరోసా కేంద్రాలను తిరిగి పునరుద్ధరించాలి %-% గ్రామస్థాయిలో వ్యవసాయ సేవలు మళ్లీ పునరుద్ధరించాల్సిన అవసరం అత్యవసరమైందిరైతులకు న్యాయం జరిగే వరకు, వ్యవసాయ శాఖ తన బాధ్యతను నిర్వహించే వరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం నాయకత్వంలో కార్యాచరణ ప్రారంభించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాను అని గడ్డం నారాయణరెడ్డి గారు హెచ్చరించారు.

# డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

## వ్యవసాయానుబంధ రంగాలకు దక్కని ఊరట

## నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు

**న్యూఢిల్లీ:** దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి
వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది.
వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు.

# చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోటు

**5691 మంది చేనేత కార్మికులకు లబ్ది**

**పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి**

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్దిదారుల వెరిఫికేషన్ పక్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ధర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

## పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి

పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపానే పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజీసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన

నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తు న్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి.

కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

## అమెరికా ఆంక్షలపై అధ్యయనం

వాషింగ్టన్: రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వాషింగ్టన్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. 'మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలని పేర్కొన్నారు. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ,తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు

ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించ నున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్- అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

## వ్యాక్సిన్‌లపై సిద్దరామయ్య వ్యాఖ్యలు అసత్యం

న్యూఢిల్లీ: హసన్ జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యక్తంచేసిన అనుమానాలను తాజాగా బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా తోసిపుచ్చారు. సిద్ధరామయ్య వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. సిద్ధరామయ్య అనుమానాలను తోసిపుచ్చిన ఆమె.. సీఎం వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయన్నారు. 'భారత్‌లో అభివృద్ధి చేసిన కొవిడ్-19 వ్యాక్సిన్‌లు అత్యవసర వినియోగ అధికార చట్టం కింద ఆమోదించడం జరిగింది. భద్రత, సమర్థత కోసం ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగానే ఇది తయారైంది. ఈ వ్యాక్సిన్‌లపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దని కూడా సూచించారు. ఇవి లక్షల మంది ప్రాణాలను కాపాడాయి. ప్రజలపై దుష్పరిణామాలు సంభవించిన కేసులు చాలా అరుదుగా చోటుచేసుకున్నాయి. ఈ వ్యాక్సిన్లపై నిందలు వేయడం మానేసి దాని అభివృద్ధి వెనక ఉన్న సైన్స్‌ను గుర్తించడం చాలా ముఖ్యం అని ఆమె తెలిపారు.

ఇదిలాఉండగా.. యువత ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్ప, కొవిడ్ వ్యాక్సిన్ కాదని బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టంచేసింది. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), దిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఈ విషయం తేలిందని పేర్కొంది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయని, తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) అధ్యయనాలు వెల్లడించినట్లు వివరించింది. అయితే గత నెలలో హసన్ జిల్లాలో గుండెపోటుతో 20 మందికి పైగా మరణించడం పై సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాన్ని గుర్తించి పరిష్కారాలు కనుగొనేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పది రోజుల్లో దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొవిడ్ వ్యాక్సిన్లను ప్రజలకు తొందరపాటుగా ఆమోదించడం, పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావొచ్చని అనుమానం వ్యక్తంచేశారు. ఇటీవల పలు అధ్యయనాలు ఈ వ్యాక్సిన్లతో గుండెపోటు పెరుగుదలకు కారణమవుతాయని వెల్లడించాయన్నారు. దీనిపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని కమిటీని ఆదేశించినట్లు తెలిపారు.


## మాలిలో ముగ్గురు భారతీయులు కిడ్నాప్

**న్యూఢిల్లీ:** మాలిలో ముగ్గురు భారతీయులు కిడ్నాప్‌కు గురయ్యారు. ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ గురువారం ధ్రువీకరించింది. పశ్చిమ మాలిలోని కాయెస్ ప్రాంతంలోని డైమెండ్ సిమెంటు ఫ్యాక్టరీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 1న ఈ ప్రాంతంలో సాయుధ దుండగులు దాడి చేసి.. అక్కడి కార్మికులను బందీలుగా తీసుకెళ్లారు. వారిలో భారత్‌కు చెందిన ముగ్గురు కార్మికులు ఉన్నారు. అల్‌ఖైదా అనుబంధ సంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లాం వాల్ ముస్లిమిన్ ఈ దాడిని తామే చేశామని ప్రకటించింది. కిడ్నాప్‌కు గురయిన వారి వివరాలను విదేశాంగశాఖ వెల్లడించలేదు. మాలి రాజధాని బమాకోలోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులు, పరిశ్రమ యాజమాన్యంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుందని విదేశాంగశాఖ తెలిపింది. ఘటనను భారత్ తీవ్రంగా ఖండించింది. బందీలను సురక్షితంగా, త్వరగా విడుదల చేయడానికి మాలీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈసందర్భంగా మాలిలోని భారతీయ పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. సాయం కోసం మన రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది.

# అమెరికాలో అక్రమంగా ప్రవేశిస్తూ దొరికిపోయిన భారతీయులు

**10,382 మందిని పట్టుకున్నట్లు వెల్లడి**

**ఎక్కువ మంది గుజరాతీయులే అని గుర్తింపు**



వాషింగ్టన్: అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తూ ఈ ఏడాది జనవరి నుంచి మే మధ్యలో 10,382 మంది భారతీయులు దొరికిపోయారు. వీరిలో పెద్దల రక్షణ లేని 30 మంది మైనర్లు కూడా ఉన్నారు. అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన వారిలో కూడా అత్యధికంగా గుజరాత్ రాష్ట్రానిక చెందిన వారున్నారు. ఈ డేటాను అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం విడుదల చేసింది. ఇటీవల కాలంలో అమెరికా సరిహద్దుల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం కావడంతో అక్రమ వలసదారులను భారీ

సంఖ్యలో అరెస్టులు చేస్తున్నారు. గతేడాది ఇదే సీజన్‌లో మొత్తం 34,535 మంది భారతీయులు అక్రమంగా చొరబడుతూ పట్టుబడ్డారు. ఈ లెక్కన ఈ ఏడాది సుమారు 70శాతం తగ్గదల నమోదైంది. రోజుకు సగటున 69 మంది అరెస్ట్ అయ్యారు. ఇదే జోబైడెన్ హయాంలో రోజుకు 230 వరకు అరెస్ట్ అయ్యేవారు. ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత మానవ అక్రమ రవాణా ముఠాలు తమ కార్యకలాపాలను గణనీయంగా తగ్గించాయి. వాస్తవానికి అమెరికా ఎన్నికల్లో హారిస్ ఓటమి దాదాపు ఖాయం అనుకొన్న సమయం నుంచి ఈ ముఠాలు తమ కార్యకలాపాలను తగ్గించినట్లు ఓ ఆంగ్ల పత్రిక వెల్లడించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో తల్లిదండ్రులు వదిలేసిన 500 మైనర్లను అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. అమెరికా-మెక్సికో, అమెరికా-కెనడా సరిహద్దుల్లో చాలా మంది తమ పిల్లలకైనా అగ్రరాజ్య పౌరసత్వం వస్తుందన్న ఆశతో వారిని వదిలేసి వెళ్లేవారు. కానీ, ట్రంప్ అధికారం చేపట్టాక ఇలా పిల్లలను వదిలేయడంపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. తరచూ ఇక్కడ అధికారులు గుర్తించే పిల్లల వయస్సు 12 నుంచి 17 ఏళ్ల మధ్యలో ఉంటోంది. చాలా అరుదుగా అంతకంటే చిన్నవారు ఉంటున్నారు. ఏప్రిల్ 2024 నాటికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ లెక్కల ప్రకారం అమెరికాలో 2.2 లక్షల మంది భారతీయులు ఎటువంటి పత్రాలు లేకుండా జీవిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి 332 మందిని అక్కడి నుంచి వెనక్కి పంపారు. భారతీయులు అక్రమ రవాణాదారుల మాటలు విని కఠిన మార్గాల్లో ప్రయాణించి అమెరికాలోకి

ప్రవేశించాలనుకొంటారు. భారీ సరిహద్దు గోడ, కంచెలను తప్పించుకొనేందుకు ప్రమాదకరమైన సముద్ర మార్గాన్ని కూడా ఆశ్రయిస్తున్నారు. మే 9వ తేదీన ఇలా ప్రయాణిస్తూ కాలిఫోర్నియాలోని డెల్ మార్ సమీపంలో పడవ బోల్తాపడి భారత్ 14 ఏళ్ల బాలుడు, 10 ఏళ్ల బాలిక ప్రాణాలు కోల్పోయారు. వీరిద్దరూ అన్నా చె÷-లలెళ్లు. ఇలాంటి పడవలు తరచూ మెక్సికో తీరం నుంచి బయల్దేరి అమెరికాలో జలాల్లోకి చొరబడతాయి.

# వీసా విద్యార్థులకు మరో గండం

**పరిమిత కాల వీసాలను విధించే యోచనలో ట్రంప్**



వాషింగ్టన్: అమెరికాలో చదువుల కోసం ప్రయత్నిస్తున్న విద్యార్థులకు అగ్రరాజ్యం మరో షాక్ ఇవ్వబోతోంది. అగ్రరాజ్యంలో ఉంటున్న విదేశీ విద్యార్థులపై మరో ఆంక్షల కత్తి వేలాడుతోంది. ఇప్పటికే వీసాల జారీకి 'సోషల్ మీడియా వెట్టింగ్'ను కఠినంగా అమలుచేస్తోన్న అగ్రరాజ్యం.. తాజాగా మరో మార్పు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. విద్యార్థి వీసాలకూ పరిమిత కాల గడువు విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు చేసింది. దీంతో విదేశీ విద్యార్థులకు కొత్త గుబులు పట్టుకుంది. దీనిప్రకారం చదువుకునే సమయం వరకే వీసా అనుమతులు ఉండనున్నాయి. ఈ ప్రతిపాదన లపై న్యాయనిపుణులు, విద్యార్థుల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పుల వల్ల విద్యార్థులపై అదనపు భారం పడుతుందని, అనవసరపు గందరగోళానికి దారితీస్తుందని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా.. ఈ మార్పులు అమల్లోకి వస్తే భారతీయ విద్యార్థులపై అధిక ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం 3.3లక్షల మందికి పైగా భారతీయులు అమెరికా వర్సిటీల్లో చదువుకుంటున్నారు. ప్రస్తుతం ఎఫ్-1 వీసాలపై అమెరికాలో ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, జే-1 వీసాలపై వచ్చిన ఎక్స్ఛేంజ్ విజిటర్లకు 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' వెసులుబాటు ఉంది. అంటే.. వారు ఎంతకాలం చదవాలనుకుంటే లేదా ఇంటర్న్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలనుకుంటే.. అంతకాలం అగ్రరాజ్యంలో ఉండే ఛాన్స్ ఇంతవరకు ఉంది. . ఎక్స్ఛేంజ్ విజిటర్స్‌గా వచ్చే విద్యార్థులు, ప్రొఫెసర్లు, స్కాలర్లు, స్పెషలిస్టులు, ట్రైనీలు, ఇంటర్న్‌లు, ఫిజీషియన్లకు కూడా ఈ సదుపాయం వర్తిస్తుంది. అయితే, ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్ వీసా సిస్టమ్‌లో మార్పులు తీసుకొచ్చేందుకు ఇప్పుడు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ విభాగం సిద్ధమైంది. విద్యార్థి వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరుచేయాలని ప్రతిపాదించింది. అంటే, ఇకపై విద్యార్థి వీసాలకు కూడా టైం లిమిట్ విధించనున్నారు. దీంతో గడువు తీరిన తర్వాత వీసా పొడిగింపునకు విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలను సమీక్షించేందుకు ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బ్జడెట్ విభాగానికి పంపించారు. అనంతరం దీన్ని ఫెడరల్ రిజిస్ట్రీలో పబ్లిష్ చేస్తారు. ఆ తర్వాత ప్రతిపాదనలపై 30 లేదా 60 రోజుల వరకు ప్రజాభిప్రాయాలను స్వీకరించి తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రజల నుంచి ఎలాంటి అభిప్రాయాలు తీసుకోకుండానే తక్షణమే అమల్లోకి వచ్చేలా దీనిపై మధ్యంతర ఉత్తర్వులు కూడా జారీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# ఐదేళ్ల వరకు నేనే ముఖ్యమంత్రిని



**మార్చడానికి బిజెపి, జెడిఎస్‌లు కాంగ్రెస్ అధిష్టానమా మీడియా సమావేశంలో వెల్లడించి సిఎం సిద్దరామయ్య**

**సిద్దరామయ్యకు మద్దతు ఇవ్వడం నా విధి అన్న డికె శివకుమార్**

బెంగళూరు: కర్ణాటకలో నాయకత్వ మార్పు అంశంపై కొన్ని రోజులుగా వినిపిస్తోన్న వ్యాఖ్యలకు చెక్ పడింది. ఐదేళు తానే కర్ణాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టంచేశారు. 'నేను సీఎంగా కొనసాగుతా. మీకెందుకు అలాంటి అనుమానాలు ఉన్నాయని బుధవారం మీడియాకు వెల్లడించారు. సీఎం మార్పు గురించి విపక్ష పార్టీలు భాజపా, జేడీఎస్ చేస్తోన్న వ్యాఖ్యలను కొట్టిపారేశారు. వారేమైనా కాంగ్రెస్ అధిష్ఠానమా అని ప్రశ్నించారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ.. సిఎంకు అండగా ఉండటం తప్ప నాకు మరో గత్యంతరం లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. అధిష్ఠానం ఏం చెబితే అది చేయాలని అన్నారు. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మరో రెండు, మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం పార్టీ అధిష్ఠానం శివకుమార్ గురించే మాట్లాడుతోందన్నారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో 'విప్లవాత్మక' పరిణామాలు నెలకొంటాయని కర్ణాటక మంత్రి కె.ఎన్.రాజన్న కూడా ఇటీవల పేర్కొన్నారు. దీంతో త్వరలోనే నాయకత్వ మార్పు తథ్యమని అధికార పార్టీలోనూ విస్తృత చర్చ నడిచింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారనే వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెర పైకి వస్తున్నాయి. శివకుమార్ కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తాననే బహిరంగంగానే

చెబుతున్నారు. ఆ నేపథ్యమూ ఈ చర్చకు దారితీసింది. అయితే వ్యాఖ్యలను డీకే శివకుమార్, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రణదీప్ సూర్జేవాలా ఇప్పటికే ఖండించిన సంగతి తెలిసిందే. 'నా తరఫున ఎమ్మెల్యేలు మాట్లాడాలని కోరుకోవడం లేదు. 2028లో రాష్ట్రంలో జరిగే ఎన్నికల పైనే నేతల దృష్టి ఉండాలి. నేను తొలుత పార్టీ కార్యకర్తను. అన్నింటికంటే పార్టీనే ముఖ్యం' అని డీకే స్పష్టంచేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు లేదని సూర్జేవాలా వెల్లడించారు.

## ఫిలిప్పీన్స్‌లో కామారెడ్డి జిల్లా వైద్య విద్యార్థి మృతి

కామారెడ్డి: ఫిలిప్పీన్స్‌లో కామారెడ్డి జిల్లాకు చెందిన వైద్య విద్యార్థి వడ్ల యోగి (23) మృతిచెందాడు. గుండెపోటుతో చనిపోయినట్లు అతడి బంధువులు తెలిపారు. పుట్టినరోజు నాడే మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. వివరాల్లోకి వెళితే.. డోంగ్లీ మండలం కుల్లెం గ్రామానికి చెందిన యోగి.. మూడేళ్ల క్రితం ఎంబీబీఎస్ కోసం ఫిలిప్పీన్స్ వెళ్లాడు. కళాశాలకు సెలవులు ఇవ్వడంతో 3 నెలల క్రితం స్వగ్రామానికి వచ్చి 15 రోజుల కిందటే తిరిగి అక్కడికి చేరుకున్నాడు. బుధవారం యోగి పుట్టినరోజు కావడంతో ఉదయం 8 గంటలకు అతడి కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఛాతీలో నొప్పి వస్తుందని యోగి తన తండ్రికి ఫోన్ చేసి చెప్పగా.. ఆస్పత్రికి వెళ్లాలని ఆయన సూచించారు. స్నేహితుల సాయంతో ఆస్పత్రికి వెళ్తుండగా మెట్లు దిగే క్రమంలో యోగి కుప్పకూలిపోయాడు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధరించారు. ఈ విషయాన్ని కుటుంబసభ్యులకు అతడి స్నేహితులు తెలిపారు. కుమారుడి మరణవార్త విని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. తమ కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

## సిగాచి పేలుడు ఘటనపై నిపుణుల కమిటీ

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పాశమైలారం పేలుడు ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. సీఎస్ఐఆర్ శాస్త్రవేత్త బి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఈ కమిటీలో సభ్యులుగా చీఫ్ సైంటిస్ట్ టి. ప్రతాప్‌కుమార్, విశ్రాంత శాస్త్రవేత్త సూర్యనారాయణ, పుణెకి చెందిన భద్రతాధికారి సంతోష్ ఘుగే ఉన్నారు. పాశమైలారం ప్రమాదానికి గల కారణాలతో పాటు కర్మాగారాల భద్రతా నియమావళి పాటించారా? లేదా? అనే అంశాలను కమిటీ తెలుసుకోనుంది. ఈ ఘటనపై నెలరోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. భవిష్యత్తులో రసాయన కర్మాగారాల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ప్రభుత్వం కోరింది. ఈ కమిటీకి డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సహకారం అందించాలని ఆదేశించింది.మరోవైపు సిగాచి పరిశ్రమ వద్దకు మంత్రి దామోదర రాజనర్సింహ, ఆ పరిశ్రమ ప్రతినిధులు వెళ్లారు. ఘటనాస్థలం నుంచి శిథిలాల తరలింపు ప్రారంభమైంది. ఈ కమిటీలో బి.వెంకటేశ్వర్,(ఏమిరేట్ సైంటిస్ట్) చైర్మన్‌గా, ప్రతాప్ కుమార్ చీఫ్ సైంటిస్ట్, డా. సూర్యనారాయణ (రిటైర్డ్ సైంటిస్ట్), సంతోష్, సేఫ్టీ ఆఫీసర్ పూణె సభ్యులుగా ఉన్నారు. ఈ ప్రమాదంపై నెల రోజుల్లో దర్యాప్తు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 40 మంది మృతి చెందారని, 33 మందికి గాయాలైనట్టు కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంతో పాటు అన్ని రకాల బీమా ÷-లకెయిమ్‌లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇక, ఘటనాస్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఫ్యాక్టరీలో బీహార్, ఎంపి, ఎపి, ఒడిశా ప్రాంతాలకు చెందినవారు పని చేస్తున్నట్టు తెలిసిందని అన్నారు. యాజమాన్యంతో చర్చించి, మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు, వికలత్వం సంభవించి విధులకు వెళ్లలేని వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడి పని చేసుకోగలిగిన వారికి ఐదేసి లక్షలు పరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఈ దుర్ఘటనలో క్షతగాత్రులకు అయ్యే వైద్య ఖర్చులన్నీ నూటికి నూరు శాతం తమ ప్రభుత్వం భరిస్తుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుబాల్లోని పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యను అందిస్తామని తెలిపారు. తక్షణ సాయంగా మృతుల కుటుంబాలకు రూ. లక్ష, గాయపడిన వారికి రూ.50 వేలు జిల్లా కలెక్టర్ నిధుల నుంచి ఇస్తున్నట్టు సిఎం ప్రకటించారు.

## పహల్గామ్ దాడిని ఖండించిన క్వాడ్ గ్రూప్

న్యూఢిల్లీ:భారతదేశానికి అతిపెద్ద దౌత్య విజయం దక్కింది. క్వాడ్ గ్రూప్ (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండించింది. 26 మంది అమాయకుల ప్రాణాలు తీసిన వారిపై చర్యలు తీసుకోవాలని క్వాడ్ గ్రూప్ విదేశాంగ మంత్రులు కోరారు. ఉగ్రదాడి నేరస్తులు, నిర్వాహకులు, ÷నాన్షియర్లపై చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. వాషింగ్టన్‌లో జరిగిన సంయుక్త ప్రకటనలో.. సరిహద్దు ఉగ్రవాదంతో సహా అన్ని రకాల ఉగ్రవాదం, హింసాత్మక తీవ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ దారుణమైన చర్యకు పాల్పడిన వారిని, నిర్వాహకులను

, ఆర్థిక సహాయం చేసిన వారిని ఎటువంటి ఆలస్యం లేకుండా న్యాయం ముందు నిలబెట్టాలి. అంతర్జాతీయ చట్టం, సంబంధిత జఔ÷ూఅఖీల ప్రకారం వారి బాధ్యతలకు అనుగుణంగా, ఈ విషయంలో అన్ని సంబంధిత అధికారులతో చురుకుగా సహకరించాలని అన్ని జఔ సభ్య దేశాలను కోరుతున్నాము' అని ప్రకటన పేర్కొంది.

# విశ్వంభర గ్రాఫిక్స్ హాలీవుడ్‌కు అప్పగింత



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.




# నటనను వదిలేశానంటూ రూమర్లు

అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్ చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్టాల్లో్ర మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.




# నెగెటివ్ ప్రచారానికి చెక్

మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజునెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గ÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్‌లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్ధతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా? అది దృష్టిలో పెట్టుకొని జన్యూన్‌గా రివ్యూస్ ఇవ్వండి.




# ఫౌజీలో మిర్చి జై ని చూడబోతున్నామా?

ప్రభాస్ 'బాహుబలి'కి ముందు చేసిన సినిమాల్లో లుక్ సింపుల్ అండ్ స్వీట్‌గా ఉండేది. కానీ బాహుబలి, సాహో, రాధేశ్యామ్ ఇలా ఈ మధ్య కాలంలో చేసిన సినిమాల్లో లుక్ విభిన్నంగా ఉంటూ వచ్చింది. కానీ చాలా మంది అభిమానులు ప్రభాస్ వింటేజ్ లుక్‌ను ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా మిర్చి సినిమాలో జై పాత్రలో ప్రభాస్ లుక్‌ను ప్రతి ఒక్క అమ్మాయి ఇష్టపడుతుంది అనడంలో సందేహం లేదు. జై లాంటి అబ్బాయి తమ జీవితంలో ఉండాలని చాలా మంది అమ్మాయిలు కోరుకుంటారు. చాలా మంది అబ్బాయిలు కూడా మనలో ఒకడు జై అన్నట్లుగా ఫీల్ అవుతారు. అలాంటి జై లుక్ లో మళ్లీ ప్రభాస్ ఎప్పుడు కనిపిస్తాడు అంటూ అభిమానులు ఎదురు చూస్తున్నారు.జై తరహా లుక్‌లో ప్రభాస్ కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో చేస్తున్న 'రాజాసాబ్' సినిమాలో మాస్ లుక్‌లో కనిపించబోతున్నాడు. కానీ ఫౌజీ సినిమాలో మాత్రం కాస్త క్లాస్‌గా, వింటేజ్ లుక్‌లో ప్రభాస్ కనిపించబోతున్నాడు అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ లుక్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో ప్రభాస్‌ను చూస్తూ ఉంటే దశాబ్ద కాలం వెనక్కి వెళ్లినట్లు ఉందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ప్రభాస్ మిర్చిలో జై పాత్రలో ఎలా కనిపించాడో అలాగే ఈ లుక్‌లో కనిపిస్తున్నాడు అంటూ అభిమానులతో పాటు ప్రతి ఒక్కరూ అంటున్నారు.ఫౌజీ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఆ సినిమా షూటింగ్ సందర్భంగానే ఈ ఫోటో దిగి ఉంటాడని, ఆ ఫోటో కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని అంటున్నారు. ఫౌజీలో ఖచ్చితంగా ఈ లుక్‌తో కనిపిస్తాడని, తద్వారా సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో ఈ సినిమా గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు దర్శకుడు హను రాఘవపూడి అధికారికంగా ప్రకటన చేయడం కానీ, లుక్ రివీల్ చేయడం కానీ చేయడం లేదు. ముందు ముందు ఈ సినిమాను ఓ రేంజ్‌లో ప్రమోట్ చేస్తామని మాత్రం ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో మేకర్స్ ప్రకటించారు.



# రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్టు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహాలు జోరుగా వినిపిస్తున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,